క్లుప్తంగా

ఎస్పీని కలిసిన దద్దాల



ఎస్పీ దామోదర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి రూరల్: జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌ను ఒంగోలులోని ఎస్పీ కార్యాలయంలో సోమవారం వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజక వర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలురెడ్డి, చింతం శ్రీనివాసులు, మోరబోయిన మహేంద్ర, గోబిశెట్టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

యోగా శిక్షకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

జరుగుమల్లి (సింగరాయకొండ): జిల్లాలో యోగా శిక్షకులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్న వారు ఈనెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని జరుగుమల్లి మండల ఆయుర్వేద వైద్యాధికారి శ్రీలక్ష్మీబాయి ఒక ప్రకటనలో తెలిపారు. యోగాలో పోస్టు గ్రాడ్యుయేషన్, డిప్లొమా చేసిన వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని, యోగా శిక్షణలో నెలకు పురుషులు 32 గంటలు, స్త్రీలు 20 గంటలు పని చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గంటకు 250 రూపాయలు చొప్పున చెల్లించనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు శనివారం ఉదయం 11 గంటలకు పూర్తి సర్టిఫికెట్లతో జరుగుమల్లి ఆయుర్వేద ఆస్పత్రి వద్ద హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. వివరాలకు 9963998779ను సంప్రదించాలని సూచించారు.

ఆరుగురు జూదరులు అరెస్టు

టంగుటూరు: మండలంలోని పొందూరు గ్రామంలో పేకాట శిబిరంపై సోమవారం ఎస్సై నాగమల్లేశ్వరరావు తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఆరుగురు జూదరులను అదుపులోకి తీసుకుని, వారి నుంచి రూ.11,138 నదదు, సెల్ ఫోన్లు, ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. అం సాంఘిక కార్యకలాపాల సమాచారం తెలిస్తే 9121102137కు సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు.

పూడికతీత పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

కనిగిరి రూరల్: పట్టణంలోని ప్రధాన రహదారుల్లో గల పెద్ద డ్రైనేజీ పూడికతీత పనులను మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ సోమవారం పరిశీలించారు. మున్సిపల్ కార్మికులకు పలు సలహాలు, సూచనలు చేశారు. కాలువల్లో నీరు పారే విధంగా పూడిక తీత పనులు జరగాలని ఆదేశించారు. ఆయన వెంట ఏఎంసీ మాజీ డైరెక్టర్ బొట్టు శ్రీను, దాసరి మురళి, పి.అరుణోదర్ తదితరులు పాల్గొన్నారు.

పొగాకు గరిష్ట ధర రూ.358

టంగుటూరు: స్థానిక వేలం కేంద్రానికి దావగూడూరు, చింతలపాలెం గ్రామాల రైతులు సోమవారం 951 బేళ్లు తీసుకురాగా వాటిలో 780 కొనుగోలయ్యాయి. వ్యాపారులు వివిధ కారణాలతో 171 బేళ్లు తిరస్కరించినట్లు ఇన్‌చార్జి వేలం నిర్వహణాధికారి సిద్ధరాజు తెలిపారు. గరిష్ట ధర కేజీ రూ.358, కనిష్ట ధర రూ.205, సరాసరి ధర రూ.305.67 పలికింది. వేలంలో మొత్తం 46 మంది వ్యాపారులు పాల్గొన్నారు.

కొండపిలో 879 బేళ్లు కొనుగోలు

కొండపి(సింగరాయకొండ): కొండపి వేలం కేంద్రంలో సోమవారం 879 బేళ్లు కొనుగోలైనట్లు వేలం నిర్వహణాధికారి జె.తులసి తెలిపారు. చోడవరం, ముప్పవరం గ్రామాల రైతులు 1085 బేళ్లు వేలానికి తీసుకురాగా వ్యాపారులు వివిధ కారణాలతో 206 బేళ్లు తిరస్కరించారు. పొగాకు గరిష్ట ధర రూ.కేజీ రూ.358, కనిష్ట ధర రూ.204, సరాసరి ధర రూ.306.01, వేలంలో 14 మంది వ్యాపారులు పాల్గొన్నారు.

నారాయణస్వామి ఆదాయం రూ.2.82 లక్షలు



విరాళం నగదును చైర్మన్‌కు అందజేస్తున్న దాతలు

సీఎస్ పురం (పామూరు): సీఎస్ పురం మండలంలోని మిట్టపాలెం నారాయణస్వామి ఆలయానికి ఆదివారం రూ.2,82,000 ఆదాయం వచ్చినట్లు ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ, ఈవో శ్రీగిరిరాజు నరసింహబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామివారి దర్శనం టికెట్ల అమ్మకం ద్వారా రూ.1,15,490, లడ్డూ ప్రసాదాల అమ్మకం ద్వారా రూ.37,540, ఆలయం వద్ద నిర్వహిస్తున్న శాశ్వత అన్నదాన పథకం నిర్వహణకు విరాళాలుగా రూ.56,506, మహాప్రాకార నిర్మాణానికి రూ.33,464, ఇతర విరాళాలు రూ.39 వేలు అందజేశారన్నారు. మహాప్రాకార నిర్మాణానికి పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం విప్పర్లపల్లి గ్రామానికి చెందిన పొందుగుల బ్రహ్మారెడ్డి నారాయణమ్మ దంపతులు రూ.25,116 విరాళం ఇచ్చారన్నారు. కార్యక్రమంలో కొమ్మినేని వెంకట్రావు పాల్గొన్నారు.



ఆస్పత్రిలో సెక్యూరిటీని నియమించాలి

ప్రభుత్వ ఆస్పత్రిలో రాత్రి పూట వాచ్‌మెన్, ఉదయం సెక్యూరిటీ గార్డులతో భద్రత కల్పించాలి. ప్రస్తుతం సొంత నిధులతో ఓ వృద్ధుడిని వాచ్‌మెన్‌గా నియమించుకున్నాం. ఆస్పత్రిలో రాత్రి పూట నర్స్‌తో పాటు సహాయకురాలిని నియమించాలి. రోజూ రాత్రి పూట పోలీస్ పికెటింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలి.

– డాక్టర్ వంశీధర్, సింగరాయకొండ



కఠిన చట్టాలు రూపొందించాలి

కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై ఘాతుకానికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలి. అలాంటి సంఘటనలు మళ్లీ ఎక్కడా జరగకుండా ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలి. మహిళా వైద్యులు, వైద్య సిబ్బందిపై దాడులు జరగకుండా చట్టాలను కఠినతరం చేయాలి. దాడులకు పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలి.

– స్వప్న ఏఎన్ఎం, కొండపి

భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



అయ్యలూరివారిపల్లెలో విశిష్ట అలంకరణలో శ్రీదేవి, భూదేవి సమేత తిరుమలనాథస్వామి



కృష్ణుడి గుడిలో ప్రత్యేక పూజలు



కృష్ణాష్టమి సందర్భంగా ఉలవపాడులో ఊరేగింపు



లింగసముద్రంలో శ్రీకృష్ణుడికి పూజలు చేస్తున్న భక్తులు



కనిగిరిలో శ్రీకృష్ణ భగవానుడి గ్రామోత్సవం

సీఎస్ పురం (పామూరు): శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను సీఎస్‌పురం మండలంలోని గ్రామాల్లో సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అయ్యలూరివారిపల్లెలో పురాతన శ్రీతిరుమలనాథస్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత తిరుమలనాథస్వామి మూలవిగ్రహమూర్తికి, ఉత్సవమూర్తులకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

వెలిగండ్ల మండలంలో...

వెలిగండ్ల: మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. కంకణంపాడు గ్రామంలో భక్తులు దేవాలయానికి కుటుంబ సమేతంగా వెళ్లి పూజలు నిర్వహించారు. పలు గ్రామాల్లో యువకులు శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలుపుకుని సంబరాలు నిర్వహించారు.

పీసీ పల్లి మండలంలో...

పీసీ పల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కొన్ని గ్రామాల్లో ప్రజలు చిన్నారులను కృష్ణుడు, గోపికలుగా అలంకరించారు.

హనుమంతునిపాడు: మండలంలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు చిన్నారులను కృష్ణుడు, గోపికలుగా అలంకరించారు. శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో శ్రీకృష్ణ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.

పామూరు: మండలంలోని గ్రామాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పామూరులోని సరస్వతి శిశుమందిర్‌లో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అలరించాయి. శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లింగసముద్రం: మండల కేంద్రమైన లింగసముద్రంలోని గోపాల్‌నగర్‌లో గోకుల యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదానం ఏర్పాటు చేశారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించారు. అనంతరం యువకులు ఉత్సాహంగా ఉట్టికొట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ పెన్నా క్రిష్ణయ్య, పెన్నా రమణయ్య, ఆవుల కొండలరావు, మట్లే వేణుగోపాల్, కల్లగుంట వీరప్రసాద్, సంగా కృష్ణారావు, గ్రామపెద్దలు భక్తులు పాల్గొన్నారు.

ఉలవపాడు: మండల పరిధిలో కృష్ణాష్టమి పండుగ ఘనంగా నిర్వహించారు. ఉలవపాడు, మన్నేటికోట, కరేడు గ్రామాల్లోని కృష్ణుడి గుడిలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి కృష్ణుని విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించారు. పిల్లలకు కృష్ణుడు, గోపికల వేషధారణలు వేయించారు. మన్నేటికోట, చాకిచర్ల గ్రామాలలో డీజె ఏర్పాటు చేసి ఊరేగింపు నిర్వహించారు. ఉలవపాడులో సినీ పాట కచ్చేరి నిర్వహించారు. భక్తులు భారీగా పాల్గొని పూజలు చేశారు. మండల పరిధిలో అన్ని గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.



టంగుటూరులో శ్రీకృష్ణుడి వేషధారణలో చిన్నారి



పీసీ పల్లి: చిన్నికృష్ణుని వేషధారణలో చిన్నారి

మర్రిపూడి: మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గంగపాలెం గ్రామంలో యువతీ యువకులు ఉట్టికొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు కమిటీ సభ్యులు బహుమతులు ప్రదానం చేశారు.



కంకణంపాడులో పూజలు చేస్తున్న భక్తులు

టంగుటూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడికి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంచి పెట్టారు. చిన్నారులు గోపీకృష్ణుల వేషధారణలో సందడి చేశారు. పలు పాఠశాలల్లో చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.

కనిగిరిలో...

కనిగిరి రూరల్: శ్రీ కృష్ణాష్టమి వేడుకలను కనిగిరిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక షిరిడీ సాయిబాబా దేవస్థానంలో సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణం, గణపతి పూజ, అభిషేకాలు, 108 నైవేద్యాల సమర్పణ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో డాక్టర్ ఎస్.సుబ్బారెడ్డి, గుత్తి శ్రీధర్ పాల్గొన్నారు. చిన్నారులు గోపిక, కృష్ణుల వేషధారణలతో వేద పండితుల ఆశీర్వచనాలు పొందారు. మహిళా భక్త బృందం ఆధ్వర్యంలో కోలాట భజనలు జరిగాయి. ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మ, వీసీ రామశాస్త్రి, ఈర్ల గురవయ్య, మండ్లా వెంకటేశ్వర్లు, పల్లా మాలకొండయ్య, రామనబోయిన శ్రీను, పి.అరుణోధర్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కృష్ణుడి ఆలయంలో మున్సిపల్ చైర్మన్ పూజలు...

కనిగిరి పట్టణంలోని శ్రీ కృష్ణుడి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఏఎంసీ మాజీ డైరెక్టర్ బొట్టు శ్రీను, దాసరి మురళి, అరుణోధర్ తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ నాయకులు చైర్మన్ గఫార్‌ను ఘనంగా సన్మానించారు. అలాగే స్థానిక దేవాంగనగర్‌లో లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోపిక, కృష్ణుల వేషధారణలతో చిన్నారులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నాయకులు పాల్గొన్నారు. వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కల్పవృక్ష వాహనంపై శ్రీకృష్ణ భగవానుడి గ్రామోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విశిష్ట పూజలు చేశారు.



పామూరు: గోపికలు, కృష్ణుడి వేషధారణలో చిన్నారులు



కనిగిరిలో మున్సిపల్ చైర్మన్ గఫార్‌ను సన్మానిస్తున్న ఆలయ కమిటీ





కనిగిరిలోని బాబాగుడిలో శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న భక్తులు

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలి

పామూరు: డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని సీఐ ఎం.భీమానాయక్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఏఎస్ఐ ముల్లా అధ్యక్షతన మండలంలోని సర్పంచ్‌లతో, అనంతరం సీఐ కార్యాలయం వద్ద వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తుపదార్థాల వినియోగం నానాటికీ గ్రామీణ ప్రాంతాలకు సైతం పాకుతోందన్నారు. పంచాయతీలో ప్రథమ పౌరులైన సర్పంచ్‌లు గ్రామాల్లోకి గంజాయి, ఇతర మత్తు పదార్థాలు రాకుండా తగు జాగ్రత్తలు వహించాలని కోరారు. ఎక్కడైనా అలాంటివి ఉన్నట్లు, విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అదేవిధంగా బెట్టింగ్ భూతం సైతం విస్తరించకుండా అరికట్టేందుకు సహకరించాలన్నారు. గ్రామాల్లో పేకాట, కోడిపందేలు, నాటుసారా, బెల్టుదుకాణాలు నిర్వహిస్తుంటే సమాచారం ఇవ్వాలన్నారు. బాల్యవివాహాలు నేరమని, ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతుంటే ఐసీడీఎస్, పోలీసులకు సమాచారం ఇచ్చి బాల్య వివాహాలు అరికట్టేందుకు సహకరించాలని కోరారు. వివిధ దుకాణాల నిర్వాహకులు ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్‌కు సహకరించాలన్నారు. సమావేశంలో హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసరావు, ఎస్.వెంకటనారాయణ, సర్పంచ్‌లు గోవర్ధన రాధాకృష్ణ, మన్నేపల్లి విజయశేఖర్, తాళ్ల నాగేశ్వరరావు, వెంకట్రావు, తుమ్మా పిచ్చిరెడ్డి, పి.రామారావు, బి.మార్కు, డి.రాజా, తదితరులు పాల్గొన్నారు.



సర్పంచులతో మాట్లాడుతున్న సీఐ భీమానాయక్

సైబర్ నేరాలపై అవగాహన

కొండపి(సింగరాయకొండ): సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి డబ్బు పోగొట్టుకోవద్దని కొండపి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.సోమశేఖర్ హెచ్చరించారు. సోమవారం సాయంత్రం స్థానిక బస్టాండ్ ఆవరణలో ప్రజలకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అలాగే స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపి ఉంచితే చర్యలు తప్పవన్నారు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దు

సింగరాయకొండ: యువత గంజాయి, మద్యం, బెట్టింగులు, పేకాట లాంటి చెడు వ్యసనాలకు బానిసై జీవితాన్ని పాడుచేసుకోవద్దని ఎస్సై బి.మహేంద్ర హితవు పలికారు. మండలంలోని మూలగుంటపాడు పంచాయతీ వెంకటేశ్వర కాలనీలో సోమవారం రాత్రి కాలనీవాసులకు చెడు వ్యసనాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ మంచి నడవడిక అలవరచుకోవాలని సూచించారు.



బస్టాండ్ ఆవరణలో అవగాహన కల్పిస్తున్న సీఐ సోమశేఖర్

ఇంట్లో నక్కి ఉన్న యువకులు పట్టివేత

కనిగిరి రూరల్:

స్థానిక పాతూరులో ట్రాక్టర్ డ్రైవర్ వెంకటరెడ్డి ఇంట్లో చొరబడి నక్కి ఉన్న యువకులను పట్టుకుని పోలీసులకు అప్పగించిన సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటరెడ్డి ఇంట్లో ఆదివారం రాత్రి ముగ్గురు యువకులు ప్రవేశించి నక్కి ఉన్నారు. ఆ యువకులు చేసిన అలికిడిని గమనించిన డ్రైవర్ వెంకటరెడ్డి.. ఇంట్లోకి దొంగలు పడ్డారంటూ కేకలు వేశాడు. దీంతో ఇరుగుపొరుగువారు వచ్చారు. అంతలో ఆ యువకుల్లో ఇద్దరు పరారవగా, మెట్ల కింద నక్కి ఉన్న ఒక యువకుడిని స్థానికులు పట్టుకుని పోలీసులకు సమాచారం ఇచ్చి అప్పగించారు. యువకుడితో పాటు వారి బైక్‌ను పోలీసులు స్టేషన్‌కు తరలించారు. వెంకటరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్సై టీ త్యాగరాజు సోమవారం రాత్రి తెలిపారు.

నాగార్పమ్మకు దద్దాల పూజలు



నాగార్పమ్మకు పూజలు చేస్తున్న దద్దాల

పీసీ పల్లి: మండల పరిధిలోని గుదేవారిపాలెంలో నూతన నిర్మించిన నాగార్పమ్మ ఆలయంలో అమ్మవారికి సోమవారం వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగార్పమ్మ కొలుపుల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు దద్దాలను ఘనంగా సన్మానించారు. ఆయన వెంట జెడ్పీటీసీ ఓకే రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బొర్రారెడ్డి, నాయకులు కటికల వెంకటరత్నం, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలురెడ్డి, వాకమల్లు రాజశేఖర్‌రెడ్డి, ముద్దపాడు సర్పంచ్ అరుణ రాజశేఖర్‌రెడ్డి, చెన్నుపాటి వెంకట్రావ్, రేగుల బాలయ్య, శ్రీకాంత్ చౌదరి, మారెళ్ల సర్పంచ్ పరిమి వెంకట్రావ్, రేగుల సుధాకర్, గుదే వీరయ్య, కుందురు సుబ్బయ్య, మక్కెన బాలకృష్ణ, మన్నం వెంకట్రావ్, ఏనుగంటి సుబ్బారావు, గుదే కోటేశ్వరరావు, ఆదినారాయణరెడ్డి ఉన్నారు.

థెరిస్సా సేవా సమితి ఆధ్వర్యంలో చీరల పంపిణీ



మదర్ థెరిస్సా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం



చీరలు పంపిణీ చేస్తున్న చైర్మన్ గఫార్, థెరిస్సా కమిటీ నాయకులు

కనిగిరి రూరల్: మదర్ థెరిస్సా సేవా సమితి జయంతి వేడుకలను సోమవారం కనిగిరిలో ఘనంగా నిర్వహించారు. థెరిస్సా సేవా సమితి కమిటీ నాయకుడు, కో ఆప్షన్ మాజీ సభ్యుడు ఎస్కే పీర్ల మస్తాన్‌వలి, ఆర్యవైశ్య నాయకుడు నాదెళ్ల నరసింహారావు ఆర్థిక సహకారంతో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలోని పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం థెరిస్సా సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ఎస్ రసూల్, పసుపులేటి అరుణోధర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ పాల్గొని మాట్లాడారు. థెరిస్సా సేవా సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. తొలుత ఇస్కాన్ కమిటీ నాయకుడు గుత్తి శ్రీధర్, కమిటీ నాయకులు కేక్ కట్ చేసి మదర్ థెరిస్సా చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అబ్దుల్ కలాం, దాసరి మురళి, చెరుకూరి చినకాశయ్య, బొట్టు శ్రీను, వాగిచర్ల వెంకటేశ్వర్లు, మంద్రు రమేష్‌బాబు, ఉప్పుటూరి గురుస్వామి, ఎస్.సమద్, ఈర్ల విజయ రామరాజు, నవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కారుణ్యమూర్తి మదర్ థెరిస్సా

కందుకూరు: పేద ప్రజలకు ఎంతో ప్రేమతత్వాన్ని పంచుతూ సేవ చేసిన మహా కారుణ్యమూర్తి మదర్ థెరిస్సా అని షైన్ ఫౌండేషన్ అధ్యక్షుడు షేక్ రహీం అన్నారు. మదర్‌థెరిస్సా జయంతి వేడుకలను సోమవారం స్థానిక కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నయీమ్‌బాషా, కరిముల్లా, బషీర్, రసూల్, డాక్టర్ రాయ్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి రూ.26 వేల ఆర్థికసాయం



విద్యార్థిని తల్లికి ఆర్థిక సాయం అందజేస్తున్న మానవత సంస్థ ప్రతినిధులు

పామూరు: ఒంగోలులో బీటెక్ చదువుతున్న పేద విద్యార్థిని పాలూరి రమ్యకృష్ణ హాస్టల్‌ఫీజు నిమిత్తం మానవత సంస్థను సంప్రదించింది. వారు స్పందించి సోమవారం స్థానిక దివ్యజ్ఞాన సమాజంలో దాతల ద్వారా సమకూర్చిన రూ.21 వేలు, మానవత స్వచ్ఛంద సంస్థ ఇచ్చిన రూ.5 వేలు కలిపి మొత్తం రూ.26 వేలకు సంబంధించిన చెక్కును విద్యార్థిని తల్లి పాలూరి విజయలక్ష్మికి అందించారు.

మానవత స్వచ్ఛంద సంస్థ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి శ్రీనివాసులు, మండల అధ్యక్షుడు మెడబలిమి మునలయ్య, మాజీ అధ్యక్షుడు పోలక తిరుపతిరెడ్డి, వెండిదండి వెంకటేశ్వర్‌రెడ్డి, తోట రమేష్, బాబూరావు, పాబోలు శివ, కోడూరి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.